# పిలుపు

ఎస్.వారిప్రియ

ఇంటికి వస్తూనే భార్య సరోజ అందించిన వార్త ఓ పట్టాన బుర్రలో ప్రవేశించలేదు రాజశేఖరానికి.

''ఎవరూ?...'' సందేహంగా మళ్లీ అడిగాడు.

''అదేనండీ... మీ ఆఫీస్ మేనేజర్ మూర్తిగారు మీరటు వెళ్లగానే మీకోసం మనిషిని పంపించారు'' సత్తు గ్లాసుతో చూరు నీళ్లలాంటి 'కాఫీ' అనే ద్రవాన్ని అందిస్తూ మళ్లీ చెప్పింది.

రాజశేఖరానికి ఆశ్చర్యమేసింది.

అతనికి యల్.డి.సి.గా ఆ ఆఫీస్‌లో ఉద్యోగం వచ్చి మూడునెలలే అయింది. ఇంకా సరైన పరిచయమే కాలేదు. అలాంటిది... తన ఇంటికి తనకోసం మనిషిని పంపటమా?!

''ఏమిటట?'' యధాలాపంగా అడిగాడు.

''చెప్పలేదు''

''రమ్మని కబురుపెట్టాడా?''

''లేదు.. ఇంకాసేపట్లో ఆయనే మనింటికి వస్తారట. మిమ్మల్ని ఎక్కడికీ వెళ్లొద్దన్నారట.''

ఆయనకలాంటి అవసరం, అగత్యం ఏమొచ్చాయి?!

కాకితో కబురంపితే కాకిలా ఆయన సమక్షంలో వాలవలసిన తనకోసం ఆయన రావటమేమిటి? యజమాని కబురుపెట్టగానే సేవకుడు హాజరు కావటం రివాజు. అలాంటిది?... యజమానే సేవకుడి కోసం వస్తున్నాడంటే... ఏదో పెద్ద విశేషమే ఉండి ఉంటుంది. ఇదేదో మహత్తరమైన ఉరుము లేని పిడుగులాంటి వార్తే!

తన వృత్తి నిర్వహణలో ఏమైనా పొరపాటు చేశాడా? లేక... తన మీద ఎవరైనా తప్పుడు కంప్లైంట్ ఇచ్చారా?

తను అందరితో మంచిగానే ఉంటాడు. తనకలాంటి శతృవులెవరూ లేరే? ఏమై ఉంటుంది? అతని ఆలోచనకు అడ్డుకట్ట వేస్తూ ఆ రెండుగదుల పెంకుటింటి ముందు విమానం లాంటి పెద్ద కారాగింది. భార్యాసమేతంగా అందులో నుండి మూర్తిగారు దిగారు. ఠీవిగా దిగి దర్జాగా నడుస్తూ కనీసం తమ బాత్‌రూం ఖరీదు కూడా చెయ్యని ఆ ఇంట్లోకి వచ్చారు. వాళ్ల అనూహ్య ఆగమనానికి కంగారుపడిన రాజశేఖర్ విరగటానికి సిద్ధంగా ఉన్న ఒక్క కుర్చీనే ముందుకు లాగాడు. మేనేజర్ కూర్చోలేదు. ఆయన భార్య మాత్రం ఎంతో స్వతంత్రం ఉన్నదానిలా కుక్కిమంచం మీద పరచిన మాసిన దుప్పటిపైనే కూర్చుంది. ఈసారి సరోజలో కూడా కంగారు మొదలైంది.

ఖరీదైన అలంకరణతో డబ్బు తెచ్చిన హుందాతనంతో పుష్టిగా, నిండుగా ఉన్న వాళ్లముందు తామిద్దరూ బీదతనం ఒలకబోస్తూ ఎముకల పోగుల్లా ఉన్నారు.

మూర్తిగారు మాత్రం నిలబడటానికే టైం లేదన్నట్లు ''మా వెడ్డింగ్ యానివర్సరీకి తప్పకుండా రావాలి'' అంటూ నొక్కిచెప్పి ఇన్‌విటేషన్ కార్డ్ చేతిలో పెట్టి వచ్చినంత వేగంగా బయలుదేరారు.

సరోజ హిందూ సాంప్రదాయానికి విలువనిస్తూ ఈమధ్యనే నేనుకొన్న రెండు చీరల్లో ఒకదానిని ఆవిడకి బొట్టుపెట్టి ఇచ్చింది. ఇద్దరూ మళ్లీ ఆహ్వానం పలికి కారెక్కారు.

అదీ అసలు సంగతి. వాళ్లు ఫంక్షన్ ఇవ్వబోతున్నారని చూచాయగా తెలుసు. కానీ.. తన పేదరికాన్ని చాటుకుంటూ అంత ఖరీదైన మనుషుల్లోకి వెళ్లటానికి తనకే కాదు సరోజ కూడా అంగీకరించదని ఆ ఆలోచన విరమించుకునే ప్రయత్నంలో ఉన్నాడు. దాన్ని తల్లక్రిందు చేస్తూ మూర్తిగారే స్వయంగా వచ్చి ఆహ్వానించారు. వెళ్లక తప్పదు. తప్పించుకునే వీలేలేదు.

సాక్షాత్తు శ్రీకృష్ణుడే కుచేలుడులాంటి తనదగ్గరకు వచ్చినంతగా ఫీలయ్యాడు రాజశేఖరం.

తన స్టేటసేదో అప్పటికప్పుడే ఆకాశం వరకు పెరిగిపోయినట్లు, స్టాఫ్‌లో ఎవ్వరికీ ఇవ్వని ప్రత్యేక గౌరవాన్ని తనకొక్కడికే దక్కేలా స్వయంగా వచ్చి ఆహ్వానించినట్లు అతని మనసంతా పులకరింతలతో పరవశించి గంతులేసింది. అది తను వర్క్ మీద చూపించే సిన్సియారిటీ కూడా కావచ్చు. అది మేనేజర్ ఈవిధంగా చూపాడేమో. ఏదేమైనాసరే ఫంక్షన్‌కి తప్పకుండా వెళ్లాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు.

సహోద్యోగుల్లో తన ప్రత్యేకతను చాటుకోవాలని ఉత్సాహంగా ఆఫీస్‌కెళ్లాడు.

ఆరోజు పైగా జీతాలిచ్చే రోజు కూడా. అంతేకాదు, రావలసిన నెలజీతంతోపాటు రాబోయే రెండు నెలల జీతాలు కూడా బోనస్‌తో సహా శాంక్షనయ్యాయి. అది మేనేజర్ మేరేజ్‌డే సందర్భంగా చాటుకుంటున్న సంతోషమేమో!

రాజశేఖరం వెళ్లేసరికి... రోజూ నవ్వులతో తుళ్లింతలతో జోకులు కట్ చేసుకుంటూ కళకళ లాడుతుండే ఆఫీస్ డల్‌గా చిన్నబోయి ఉంది. స్టాఫంతా స్తబ్దుగా నిస్తేజంగా కనిపించారు. అర్థంకాలేదు. తనున్న ఉత్సాహంలో ఆవిషయాన్ని అంతగా పట్టించుకోని రాజశేఖరం జేబులో నుండి కార్డ్‌తీసి గొప్పగా అందరికీ చూపుతూ మూర్తిగారు స్వయంగా భార్యతో ఇంటికి వచ్చి పిలిచిన సంగతి చెప్పి ఆరోజు అందుకునే డబ్బుతో ప్రజెంటేషన్ కొనటానికి స్టాఫ్‌ని కూడా రమ్మన్నాడు.

వాళ్లంతా వెర్రివాణ్ని చూచినట్లు చూసారు. తరువాత వాళ్లలో వాళ్లే ఒకర్నొకరు వింతగా చూసుకుని అందరూ ఒక్కసారిగా ఆఫీస్ దద్దరిల్లేలా నవ్వారు.

నిజంగా రాజశేఖరానికి మతిపోయినట్లయింది. అందరూ గుంపుగా అతని చుట్టూ చేరారు. అందరి వైపూ వెర్రిచూపులు చూశాడు.

''పాపం... ఉద్యోగంలో కొత్తగా చేరాడు. ఇటువంటి వ్యవహారాలు కొత్తవే. అతన్ని ఏడిపించకండ్రా'' వాళ్లలో కాస్తంత సంస్కారమున్న వామనరావు సమర్ధించబోయాడు.

ఇందులో తన పొరపాటేమిటో రాజశేఖరానికి ఎంతకీ అర్థంకాలేదు.

అందరి వదనాల్లో అంతకు ముందున్న నిర్లిప్తత మాయమై హాస్యం తాలూకు ఉత్సాహం చోటుచేసుకుంది.

''అసలు విషయమేమిటో చెప్పండ్రా. మన మేనేజరే భార్యతో వచ్చి స్వయంగా పిలిచాడు. వెళ్లకపోతే బావుంటుందా?''

''వెళ్లవలసిందే. కాకపోతే... స్వయంగా వచ్చి ఎందుకు ఆహ్వానించాడో తెలుసా?''

తెలీదన్నట్లు తలూపాడు.

''పిలుస్తాడు నాయనా. వచ్చి పిలుస్తాడు. ఇంటికీ

వస్తాడు... నువ్వింట్లో లేకుంటే నట్టేట్లో ఉన్నా.. ఎక్కడుంటే అక్కడికి.. వచ్చి ఇన్విటేషనిచ్చి ఆహ్వానిస్తాడు. ఐతే ఫంక్షన్‌కి వెళ్లిన మనం... భారీగా చదివింపులు చదివించుకోవాలి అని హెచ్చరించటానికి స్వయంగా వచ్చి పిలుస్తాడు'' గుర్నాథం దగ్గరగా వచ్చి చిదంబరం రహస్యమేదో ఊదినట్లు చెప్పాడు చిన్నగా.

''ఆ విషయం తెలీక ఆయనే స్వయంగా వచ్చి పిలిచాడని పొంగిపోతున్నాడురా గురుడు'' అంటూ అందరూ తమ తమ జేబుల్లో నుండి వరుసగా కార్డులు తీసి చూపించారు.

రాజశేఖరం మనసు చిన్నబోయింది.

''లేకపోతే ఫంక్షన్ ఖర్చులన్నీ ఎలా పోగవుతాయి నాన్నా?''

''నీకు తాగటానికి ఇచ్చే మంచినీళ్ల ఖర్చు కూడా చెల్లించేసుకున్నట్లే బ్రదర్.''

అందరూ కలసి రెండు చెవులదగ్గరా చేరి జోరీగల్లా హోరుపెడుతున్నారు.

''బహుమతులు వస్తురూపేణా కాదు, డబ్బురూపేణా తినిపించు సంతోషిస్తాడు. ఇంకా శాంక్షన్ చేసిన డబ్బుతోపాటు నువ్వు నిల్వచేసిన స్పేర్ మనీ ఏదైనా ఉంటే... అది కూడా కలిపి చదివించుకో. అప్పుడు బాస్ సంతృప్తిపడి నీ కళ్లల్లోకి ఓ ప్రశంసాపూర్వకమైన

''ఎందుకు బ్రదర్! ఈశ్రమంతా లేకుండా భార్యాబిడ్డల్తో ఈ మూడు నెలలూ మావగారింటికి పోతే పోలా?''

''ఛీ... సంస్కారం ఏమాత్రంలేని మనుషుల రూపాల్లో ఉన్న మృగాలు'' అనిపించింది రాజశేఖరానికి. వాళ్ల భావాలను అతనెందుకో జీర్ణించుకోలేకపోతున్నాడు.

మేనేజర్ ఎంత చీప్పైపోయాడు! వాళ్ల జుగుప్సాకర ధోరణి భరించలేక ఎలాగో బైటపడి భార్య సరోజను తీసుకుని బజారెళ్లాడు. తనివ్వబోయే బహుమతి సందర్భోచితంగా అందరిలోనూ, అన్నిటిలోనూ ఒక




''ఇది మనబోటి సాధారణ గుమాస్తాగాళ్లకి ఈ హైటెక్ యుగంలో కొత్తగా సంక్రమించిన సాంప్రదాయం అని.. పాపం... ఈ మానవుడికి తెలీదులా ఉంది.''

''లేకపోతే... అడిగినా గతిలేని రెండు నెలల జీతాలు అడక్కుండానే బోనస్‌తో సహా ఎందుకు శాంక్షన్ చేశాడనుకుంటున్నావు నాయనా?!''

''మన మీద జాలిపడి ఇచ్చాడనుకుంటున్నావా తండ్రీ?!''

''ఈపాటికి ఎవడి దగ్గర్నుండి ఎంత వసూలు కావాలో లిస్ట్‌లోకి ఎక్కే ఉంటుంది బాబూ.''

చూపు పారేస్తాడు.''

''ఆ తరువాత... మూడు నెలలూ నీ భార్యాబిడ్డల్తో కలసి మునిసిపాలిటీ పంపుల్లో నీళ్లుతాగి కడుపు నింపుకోవలసిందే.''

''ఎండాకాలం... మునిసిపాలిటీ పైపుల్లో కూడా నీళ్లు రావునాయనా. బావులూ, చెరువులూ వెతుక్కోవలసిందే.''

''అంతేగాని చదివింపు ఇచ్చుకోకపోతే... వచ్చేనెల ఈపాటికల్లా ఉద్యోగం ఊడుతుంది. జాగ్రత్తగా ఉండుభాయీ... అదే చదివింపు, బహుమతులు, కానుకల రూపంలో మనమిచ్చే లం..చం.''


ప్రత్యేకత సంతరించుకన్నదై... లైఫ్‌లాంగ్ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా ఉండాలని అతని గాఢాభిప్రాయం.

ఆమాటే సరోజతో అన్నాడు.

అతని అభిరుచిని, అభిప్రాయాన్ని ఆమె ఎన్నడూ కాదనదు.

ఎన్నిషాపులు తిరిగి వెతికినా అతని అభిరుచికి తగిన ఐటమ్ కనిపించలేదు. చివరగా నగరంలోనే అతి పెద్ద బొమ్మల షాపులోకి వెళ్లారు.

అక్కడ... కళ్లు చెదిరే రంగులద్దీ, నగిషీలు చెక్కబడి బంగారు మలామాతో ఆకృతులు దిద్దిన మెరిసి



## ఫెర్రీ దుస్తులు

కొత్తదనం ఎవరికిష్టం వుండదండీ! ఇటలీలోని 'ఫెర్రీ' దుస్తులకు విపరీతమైన గిరాకీ పెరిగిందట. కొత్త మోడల్‌తో తయారు చేస్తున్న ఈ దుస్తులు మహిళల్ని విపరీతంగా ఆకర్షిస్తున్నాయట. 'రెడీటువేర్'గా తయారుచేసి 'మేజిక్‌టచ్' ఇస్తున్నారట. ఫెర్రీ రూపొందించిన 'ఉమెన్‌కోట్' అందాలను ద్విగుణీకృతం చేస్తోందిట. ఇవి ధరిస్తే మనసు ఉల్లాసంగా ఉండటమేగాదు వయసు పదేళ్ళు తగ్గినట్టు అనిపిస్తారట. అదీసంగతి! మరి మహిళలు వదిలిపెడతారా? తమ వయసు తగ్గినట్టుందంటే ఎంతరేటయినా కొంటారండీ బాబు ఈ ఆడాళ్ళు! కాదంటారా?

## పాము తలే పాపకు బ్రేక్‌ఫాస్ట్?!

అనగనగా ఓ పాప... ఆపాప పేరు రుతుజ. వయసు తొమ్మిదినెలలు మాత్రమే. బుద్ధిగా ఆడుకుంటోంది. ఆపాపను చూసిన ఓ పాము పాప దగ్గరకి వచ్చి 'పాపా! పాపా! నిన్ను కరిచేస్తాను' అంటూ బెదిరించే లెవల్లో బుసకొట్టింది.

ఆపాపేమో ఓ బోసినవ్వు (పాలపళ్ళతో) నవ్వి, ఆ పామును చేతిలోకి తీసుకొని, చిన్నికృష్ణుడికి మల్లే తన పాలపళ్ళ మధ్య నోట్లో పెట్టుకుని బబుల్‌గమ్‌లా పాము తలని నమిలేసింది యమునా నదిలో కాళిందికి మల్లే. పాముకు పరాభవమే కాదు, చచ్చూరుకుంది. పాప తల్లిదండ్రులు ఏకావెకిన హాస్పిటల్‌కు తీసుకెళ్తే, పాప ఓకే. పాము డెడ్ అని తేల్చేసారు.

మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. కుక్క మనిషిని కరిస్తే వార్తకాదు, మనిషి కుక్కని కరిస్తే వార్త. ప్రస్తుతం పాప వైద్యుల పర్యవేక్షణలోవుంది.

- రాజి

పోతున్న అందమైన అందాల బొమ్మలు. వివిధ ఆకృతుల్లో ఆకర్షణీయంగా సైజుల వారీగా అద్దాల మందిరాలలో తీర్చి పేర్చిన కనువిందైన బొమ్మలు. మనసును ఆకట్టుకునే చిత్రాతి చిత్రమైన బొమ్మలు...

అన్నీ చూశాక... తూగుటుయ్యాలపై ఆశీనుడై.. అలవోకగా కూర్చుని... ఆత్మసఖి రుక్మిణి అందిస్తున్న ప్రణయ పూజా కుసుమాన్ని అందుకుంటూ... చుట్టూ ఏర్పరచిన అద్దాలతో ఎటు చూచినా తామిద్దరే అయి... ప్రతిఫలిస్తూ... అంతఃపుర శయనాగారంలో ప్రణయ రాసలీలా మానసచోరుడు శ్రీకృష్ణుని బొమ్మ దగ్గర రాజశేఖరం చూపులు ఆగిపోయాయి. సరోజ కూడా ఆ బొమ్మనే తదేకంగా చూస్తోంది.

నేత్రపర్వంగా, మనోరంజికంగా ఉంది.

రుక్మిణి చేతిలో ప్రణయ కుసుమంతోపాటు కనుద్వయం నిండా ప్రేమామృతం!

ఆప్రేమైక మూర్తుల కమనీయ సుందర ప్రణయ దృశ్యం అత్యద్భుతం!

తన తాహతుకు మించిందే ఐనా అదే తీసుకున్నాడు రాజశేఖరం.

ఫంక్షన్‌కి సరోజను కూడా రమ్మంటే ''మనకంటే తక్కువవాళ్ల దగ్గరే మనకు విలువ, గౌరవం దక్కుతాయండీ. మనకంటే గొప్పవాళ్ల ముందు మన విలువలు వెలాతెలా పోతాయి. అందులో ఆడవాళ్ల విషయంలో మరీను. నేను రాను. మీరు వెళ్లిరండి'' నొప్పింపక తానొవ్వక అన్నట్లు నర్మగర్భంగా వివరించి చెప్పింది.

అదీ నిజమేనేమో!

ఆడవాళ్ల పరిస్థితి మగవాళ్ల స్థితిగతుల్ని ఇట్టే పట్టించేస్తుందట.

మగవాళ్లు అంతగా పట్టుబడరు. ఎవరూ అంతగా పట్టించుకోరు.

'పెళ్లితంతు ముగిసాక చదివింపుల పర్వంలో తనిచ్చే బహుమతే మొదటిది కావాలి. అది అందిస్తున్నప్పుడు బాస్ కళ్లలో కనిపించే ప్రశంసని స్వయంగా స్వీకరించాలి. అంతగొప్ప విలువైన బహుమతి ఇచ్చినందుకు ఆయనా, ఇవ్వగలిగినందుకు తనూ ఆనందించి గర్వించాలి' అనుకుంటూ ఒక్కడే వెళ్లాడు.

అదృష్టంకొద్దీ... బహుమతిగా తనందించటమే మొదటిదయింది.

''తప్పుకోండి... తప్పుకోండి'' అంటూ హడావుడి పెడుతున్న మనిషివైపుతిరిగి చూసిన రాజశేఖరం బిగుసుకుపోయాడు.

ఆమె బాస్ ఇంట్లో పనిమనిషి. చేతుల్లో ట్రేతో వస్త్రాన్ని అడ్డుతొలగమంటుంది. అదికాదు ఆశ్చర్యం... దాని ఒంటిమీద... సరోజ బాస్ భార్యకు పెట్టిన చీర. తను మొదటి నెల జీతంతో సరోజకు కొనిపెట్టిన రెండు చీరల్లో ఒకటి! సాధారణ ఖరీదు చీరలైనా తన ప్రేమంతా వాటిని భార్యకు కొనిపెట్టటంలోనే ఉంది. అప్పటికప్పుడు గత్యంతరం లేక బాస్ భార్యకు పెట్టింది సరోజ.

ఆ పరిస్థితిని ఎలా అంచనా వెయ్యాలి?!

తూలి పడబోయి నిలదొక్కుకుని.. ముందుకు చూస్తే... మనసు ముక్కలైంది రాజశేఖరానికి. కరెన్సీ కవర్లని మాత్రమే చిరునవ్వుతో అందుకుంటూ వచ్చిన ప్రజెంటేషన్స్‌ని నిర్లక్ష్యంగా ఓవైపు పడేస్తున్నాడు. ఫలితం... పైవాటి క్రింద అడుగున పడిన తను ప్రాణప్రదంగా ఎన్నుకున్న రుక్మిణీకృష్ణుల అద్దాల ప్రణయమందిరం టప టప మంటూ పగిలి కూలింది.

పగిలింది ఆ మందిరం కాదు... రాజశేఖరం హృదయం.

కూలింది అద్దాలు కాదు... అతని భార్యాపిల్లల నోటిదగ్గరి అన్నం!!

అతని గుండెల్లో లావా పొంగి పొర్లింది.

రాజశేఖర్ మస్తిష్కంలో తోటి సహోద్యోగుల సలహాలు, సరోజ వెలిబుచ్చిన అభిప్రాయాలు రిపీటవుతూ గందరగోళం సృష్టిస్తున్నాయి.

వాళ్లన్నట్లు... మనిషి విలువనూ మనసు విలువనూ కొలిచేది డబ్బు ఒక్కటేనా?!

ఇక అక్కడ ఒక్కక్షణం కూడా నిలువరించుకోలేకపోయాడు. వడివడిగా ఇంటిదారి పట్టాడు. వాకిలి దగ్గరకు రాగానే... అక్కడ కనిపించిన దృశ్యం అతన్ని స్తంభీభూతుణ్ని చేసింది.

నాలుగిళ్లలో పాచిపని చేసుకుని బ్రతికే లక్ష్మి పెళ్లి చేసుకున్నట్లుంది. పసుపుబట్టల్తోనే భర్తతో సహా సరోజ దగ్గరికి ఆశీస్సుల కోసం వచ్చింది. సరోజ ఆ అమ్మాయి నుదుట బొట్టు పెట్టి రెండవ చీరను పండు, తాంబూలం పెట్టి ఇచ్చింది. లక్ష్మి కళ్లు ఆర్ద్రమయ్యాయి.

లక్ష్మి కృతజ్ఞతగా విశ్వాసాన్నీ సంతోషాన్నీ చాటుకుంటున్నట్లు భర్తతో కూడా సరోజ పాదాలపైకి వంగి దణ్ణం పెడుతోంది. సరోజ నిండు మనసుతో ఆశీర్వదిస్తోంది.

ఆ చీరకి సార్థకత చేకూరినట్లనిపించింది రాజశేఖరానికి.

కొలీగ్స్ చేసిన అవహేళనలూ, హెచ్చరికలూ సమ్మెటపోట్లై తలను బద్దలు కొడుతూంటే... అతని చేతిలో మేనేజర్ ఇచ్చిన ఇన్విటేషన్ కార్డు నలిగి ఉండలు చుట్టుకుపోతూంది.

★

